# అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే..



నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్‌తో కలిసి ప్రచారంలో భారీగా పాల్గొన్న మహిళలు



కార్వాన్‌లోఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను కలిసి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న కార్వాన్ బీఆర్ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు - కార్వాన్, నవంబర్ 24

చాంద్రాయణగుట్ట, నవంబర్ 24 : ఇంటింటి ప్రచారంలో చాంద్రాయణగుట్ట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డి దూకుడు పెంచారు. శుక్రవారం జంగమ్మెట్ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో గులాబీ దళంతో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాలకు ఇచ్చిన ప్రాధాన్యతనే మైనార్టీలకు కేసీఆర్ ఇచ్చారని గుర్తు చేశారు. హరిజన, గిరిజనుల అభివృద్ధిపై దృష్టిసారిం పథకాలు అమలు పర్చారన్నారు. గురుకుల, మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలతో నాణ్యమైనవిద్య అందిస్తున్నారాన్నారు. సీమాంధ్రా పాలనలో పాతనగరంతో ప్రతి ఆరు నెలలకు ఒక్కసారైన కర్ఫ్యూ ఉండేదని గుర్తు చేశారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన కేసీఆర్ ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో పరిపాలన అందించారన్నారు. కార్యక్రమంలో జంగమ్మెట్ డివిజన్ గులాబీ శ్రేణులు స్వరూప రాంసింగ్, సభావత్ గిరిధర్ నాయక్ పాల్గొన్నారు.

### ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తాం

ప్రజల ఆశీర్వాదంతో విజయం దిశగా అడుగులు వేస్తున్నామని యాకుత్‌పుర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గౌలిపుర డివిజన్ బస్తీలో పర్యటించిన ఆయన ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో (కరపత్రాలను) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామ సుందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్‌ను విమర్శిస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఏనాడైనా ప్రజల సమస్యలను పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. కనీసం ప్రజల్లోనైనా ఉన్నారా అన్నారు. ఎన్నికలు వస్తే ప్రజల కోసం మేం ఉన్నామంటే మేం ఉన్నామని లేనిపోని మాయమాటలు చెప్పి ఓట్ల రాజకీయానికి తెర తీయడం కొన్ని పార్టీల నేతలకు అలవాటుగా మారిందన్నారు. ఈసారి గులాబీ అభ్యర్థులు నూటికి నూరుశాతం విజయం సాధించి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ కొనసాగుతారని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రచారంలో గౌలిపుర డివిజన్ అధ్యక్షుడు సీఎం ప్రవీణ్‌రాజు, మాజీ అధ్యక్షుడు తిరుపతి శివకుమార్, బొడ్డు సాయిబాబా, తల్లోజు సంతోష్‌చారి, ఆనంద్ మోహన్, లడ్డు, మహేందర్, శారద, శైలజ, తరంగిణి, శివరాణి పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

తెలుగు యూనివర్సిటీ, సుల్తాన్‌బజార్, నవంబర్ 24 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలే తనను గెలిపిస్తాయని నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్ దీమా వ్యక్తం చేశారు. శుక్రవారం గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని పద్మనాభనగర్ కాలనీ, కరోల్ బాగ్, అంబేద్కర్ నగర్, శ్యామ్‌రావు నగర్, విష్ణునగర్, అజీమ్ టవర్స్ ప్రాంతాల్లో నిర్వహించిన పాదయాత్రకు విశేష మద్దతు లభించింది. సాయంత్రం విజయ్‌నగర్ కాలనీ డివిజన్ ఆంధ్రాబ్యాంక్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బంగారు ప్రకాశ్, పార్టీ కో - ఆర్డినేటర్ ప్రదీప్ అగర్వాల్, సీనియర్ నాయకులు సి. సంజయ్, విజయ్‌నగర్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు అభిషేక్ గోపరాజ్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.




గణపతి సేవాసమితి ఆలయం వద్ద పూజలు చేసి ప్రచారంలో పాల్గొన్న ఆనంద్‌కుమార్ గౌడ్



### ఉండమ్మా బొట్టు పెడతా అంటూ మహిళా నాయకురాళ్ల వినూత్న ప్రచారం..

నాంపల్లి నియోజవర్గంలో మహిళా నాయకురాళ్లు గడపగడపకు తిరిగి మహిళలకు బొట్టుపెట్టి బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపాలని అభ్యర్థించారు. మహిళ సంక్షేమానికి సీఎం కేసీఆర్ చేస్తున్న కృషిని వివరించి చైతన్యం చేశారు. పోలీస్ వ్యవస్థలోనే షీ టీమ్స్ తీసుకువచ్చి ప్రభుత్వం తమకు భరోసా నింపిందని అనూహ్య స్పందన మహిళలతో పాటు యువతుల నుంచి లభించింది.



జంగమ్మెట్‌లో ప్రచారం చేస్తున్న చాంద్రాయణగుట్ట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డి



గౌలిపుర డివిజన్ బస్తీలో ప్రచారంలో పాల్గొన్న యాకుత్‌పుర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి

# సాయిభజన్స్ - భక్తి సంగీతం

రవీంద్రభారతీ, నవంబర్ 24: సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతీలోని మెయిన్ హాల్‌లో సాయిభజన్స్- భక్తి సంగీతం, సీల్‌వెల్ సుస్వరాలు- 44 కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావు హాజరయ్యారు. కళా సామ్రాట్ పొత్తూరి రంగారావుకు కల్చరల్ ఐకాన్ పురస్కారం ప్రదానం చేశారు. కోలేటి దామోదర్ గుప్తా మాట్లాడుతూ.. సత్యసాయి బాబా జయంతి వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయన్నారు. పొత్తూరి రంగారావు 48 ఏండ్ల కళారంగం, జీవిత ప్రస్థానానికి కల్చరల్ ఐకాన్ అవార్డుతో సన్మానించడం అభినందనీయమన్నారు. నవరస గాయని ఆమని బృందంచే సినీ సుస్వరాలు- 44 సత్యసాయి, షిర్డీ సాయిబాబా గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో వాసవీ చైర్మన్

**పొత్తూరి రంగారావుకు కల్చరల్ ఐకాన్ పురస్కారం**

విజయ్‌కుమార్, దైవజ్ఞశర్మ, విరూపాక్ష స్వామి, లంకా లక్ష్మీనారాయణ, మహ్మద్ రఫీ, శృతిలయ సీఎండీ భీంరెడ్డి, తాటి కొండ పట్టాభి, బొప్పన నరసింహారావు, శృతిలయ ప్రధాన కార్యదర్శి గాయని ఆమని , కుసుమ బోగరాజు, లయన్ రామచందర్ రావు పాల్గొన్నారు.



పొత్తూరి రంగారావుకు కల్చరల్ ఐకాన్ పురస్కారం ప్రదానం చేస్తున్న కోలేటి దామోదర్‌గుప్తా



కార్వాన్ నియోజకవర్గంలో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన వేదిక పై నుంచి ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కౌసర్ మొహినుద్దీన్ **- కార్వాన్, నవంబర్ 24**

## ప్రవీణ్, ప్రశాంత్‌లను హాజరుపర్చిన జైలు అధికారులు

నాంపల్లి కోర్టులు, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ) : టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో ప్రధాన నిందితుడు పులిదిండి ప్రవీణ్‌కుమార్, 16వ నిందితుడు సాన ప్రశాంత్ అలియాస్ ప్రశాంత్‌రెడ్డిను శుక్రవారం 12వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట జైలు అధికారులు హాజరుపర్చారు. ఈ కేసులో 36వ నిందితుడి వరకు అందరూ హాజరుకాగా మురళీధర్‌రెడ్డి గైర్హాజరు కావడంతో ఆయన తరపున న్యాయవాది గైర్హాజరు పిటిషన్‌ను దాఖలు చేశారు. ఎగ్జామినేషన్ ప్రక్రియ పూర్తి కాకుండానే డిసెంబర్ 8కి విచారణను వాయిదా వేస్తూ మెజిస్ట్రేట్ వి.ఈశ్వరయ్య ఉత్తర్వులు జారీ చేశారు. 16వ నిందితుడి బెయిల్ పిటిషన్‌పై సిట్ పీపీ కౌంటర్ దాఖలు చేశారు. 2వ నిందితుడిగా ఉన్న రాజశేఖర్‌రెడ్డికి బావమరిది కావడంతో గ్రూప్-1 పరీక్షలో ప్రథమ ర్యాంక్ సాధించడం జరిగిందని, దాని కీలక పత్రాలు సేకరించాల్సి ఉందని పీపీ కోర్టుకు వివరించారు. నిందితుడికి చెందిన ల్యాప్‌టాప్ సమాచారం మేరకు విచారణ చేపట్టాల్సి ఉందన్నారు. నిందితుడి కూతురి ఆరోగ్య పరిస్థితి వల్ల భారత్‌కు వచ్చాడని, విమానాశ్రయంలోనే పాస్‌పోర్టు జప్తు చేసి సిట్ అధికారులకు అందించారన్నారు. షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేయాలని నిందితుడి తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు.

## ఎన్‌సీసీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ





ప్రజలు కులమతాల పేరుతో గొడవలకు దిగకుండా ఐకమత్యంతో ఉండాలని, మత సామరస్యాన్ని నెలకొల్పే దిశగా కృషి చేయాలని కమ్యూనల్ హార్మొని పేరుతో ఎన్‌సీసీ గ్రూప్ విద్యార్థులు అవగాహన కల్పించారు. శుక్రవారం శాంతిని కాపాడాలని కోరుతూ అబిడ్స్‌లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు ఏఆర్‌టీవై, బీటీవై హైదరాబాద్ ఎన్‌సీసీ గ్రూప్ విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. **- కార్వాన్, నవంబర్ 24**

## రెండు రోజులు ఉచిత ఆరోగ్య శిబిరం

కార్వాన్, నవంబర్24 : లతా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విరించి దవాఖాన సహకారంతో సీతారాం బాగ్‌లోని ఆలయంలో ప్రాచీన శ్రీరామ మందిరంలో అక్టోబర్15 న ప్రారంభమైన భారత భాగ్య సమృద్ధి యజ్ఞం నవంబర్ 27న ముగుస్తుంది. ఈ క్రమంలో నెల రోజులకు పైగా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిన ప్రాంగణంలో ఒక మంచి సంకల్పంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించేందుకు నిర్ణయించినట్లు లతా మా ఫౌండేషన్ చైర్మన్ కొంపెల్లి మాధవీ లత తెలిపారు. నవంబర్ 25, 26న రెండు రోజుల పాటు ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పిల్లలు, పెద్దలు అందిరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్రాజు అన్నారు. గురువారం టోలిచౌకి ఎంఎస్ క్రియేటివ్ పాఠశాలలో ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏసీపీ శంకర్రాజు విద్యార్థులకు జీబ్రా క్రాసింగ్, ఫ్రీ లెఫ్ట్, సిగ్నల్ జంప్, ట్రిపుడ్ రైడింగ్ అంశాలు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సాజిద్ అలీ, ప్రిన్సిపాల్ ముదస్సిన్ ఫర్హీన్, హెడ్ మాస్టర్ సరీనా ఖుద్దూస్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, నవంబర్ 24**